ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

సోమ వారం, ఫిబ్రవరి **28, 2011**

పధ్నాల్గవ సమావేశము, సంపుటము **II** , నంబరు. **1**

వికృతి నామ సం. మాఘ బ. **11**

**MONDAY, THE 28TH FEBRUARY, 2011**

**FOURTEENTH SESSION, VOLUME II, NO.1**

**9 PHALGUN, 1932 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – **500 004.**


**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ మహ మ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ గిడుగు రుద్రరాజు |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి |
| | | శ్రీ చుక్కా రామయ్య |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **అదనపు కార్యదర్శి** | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ప్రత్యేక అధికారి** | **:** | శ్రీ ఎ. రామిరెడ్డి |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ మహమ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ కలవచెర్ల వెంకటేశ్వర రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| **చీఫ్ మార్షల్** | ః | శ్రీ సిహెచ్.వి. చెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పోరంకి శివదీక్ష |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## సోమవారం , ఫిబ్రవరి 28, 2011

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః

   విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
**2011, ఫిబ్రవరి 28వ తేది, సోమవారం**
పధ్నాల్గవ సమావేశపు ఏడవ రోజు
(సభ ఉదయం 10.00 గంటలకు 'వందేమాతరం' గీతాలాపనతో ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * * * *

MR CHAIRMAN: Now, Question hour

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం ) : అధ్యక్షా, రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి ప్రభుత్వ ఆస్తులను ధారాధత్తం చేసి సాక్షి తాలూకు మీడియాలో షేర్లు కలెక్ట్ చేసి, పెట్టుబడులు సంపాదించి అధికార దుర్వినియోగం చేశారని ఆదాయపు పన్నుశాఖ ఇచ్చిన అసెస్‌మెంట్‌పై చర్చించడానికి వాయిదా తీర్మానాన్ని ఇవ్వడం జరిగింది. ఈ ఉత్తర్వులను చూచినట్లయితే, రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తిన్నాయని చాలా స్పష్టంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలుస్తోంది. మాకు ఫలానా ఫేవర్ ఈ ప్రభుత్వం చేసింది కాబట్టి సాక్షిలో పెట్టుబడులు పెట్టడం జరిగిందని ఆ కంపెనీలు చాలా స్పష్టంగా చెప్పడమే కాకుండా, కమిట్ అవ్వడం కూడా జరిగింది. అదే విధంగా, కొన్ని బోగస్ కంపెనీలు కూడా ఉండడం జరిగింది. ఆదాయపు పన్ను శాఖ జారీ చేసిన నోటీసులను తీసుకోవడానికి ఆ కంపెనీలు ఎక్కడా లేవు. ఇటువంటి పెట్టుబడులు దాదాపు రూ.15కోట్లుగా తేలింది. ఈ విధంగా, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి అధికార దుర్వినియోగంతో దాదాపు రూ.300కోట్లను అసాక్షిలో పెట్టుబడులుగా సంపాదించడం జరిగింది. ఇది చాలా తీవ్రమైన అంశం కాబట్టి, దీని మీద లెజిస్లేచర్ కమిటీని కానిస్టిట్యూట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, దీనిపై చర్చకు అనుమతించవలసిందిగా కోరుతూ, వాయిదా తీర్మానాన్ని ఇవ్వడం జరిగింది. దీనిలో అర్జెన్సీ ఉంది కాబట్టి ఇంతకంటే ప్రాధాన్యం ఉన్న అంశం మరొకటి ఉండదని మేము భావిస్తున్నాము.

MR.CHAIRMAN: I would disallow this Adjournment Motion. You come in other way then we will see.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, అత్యవసరమైన ప్రాధాన్యతా అంశంగా మేము దీనిని భావిస్తున్నాము. ప్రభుత్వాలు నిర్వహించవచ్చు. ప్రభుత్వాలు నిర్వహించిన తరువాత, అధికార దుర్వినియోగం జరిగిందని రుజువైంది. మేము దీనిపై ప్రత్యేకంగా ఏమీ ఆరోపణలు చేయడం లేదు. కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆదాయపు పన్ను శాఖ వారే అసెస్‌మెంట్ ఆర్డర్ పాస్ చేస్తూ, పూర్తిగా అధికార దుర్వినియోగం జరిగిందని నిర్ధారణ చేయడం జరిగింది. ఇది రాష్ట్ర ఆస్తులకు, రాష్ట్ర అధికార దుర్వినియోగానికి సంబంధించిన వ్యవహారం కాబట్టి, ఈరోజు బిజినెస్‌ను వాయిదా వేసి దీనిని వెంటనే చర్చకు స్వీకరించాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

MR.CHAIRMAN: You come in different form under Rule 70 or Rule 311. We will allow it.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఆ విధంగా రావడానికి మరల కొంత సమయం పడుతుంది. దీనిపై ప్రాధాన్యతను గుర్తించి అయినా సరే, వాయిదా తీర్మానాన్ని అనుమతించవలసిందిగా తమరును కోరుతున్నాము.

(అంతరాయం)

డా. మసాల పద్మజ (కర్నూలు ) : అధ్యక్షా, గత డా.వై.యస్. ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఏ విధంగా దోచుకున్నదనేది రుజువైంది కాబట్టి, దీనిపై చర్చించడానికి ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని అనుమతించాలని కోరుతున్నాను.

( 'పతా నహీ, దొంగ సొత్తు 'అనే హెడ్డింగులతో ఆంధ్రజ్యోతి వార్తాపత్రికలో వచ్చిన క్లిపింగ్స్‌ను తెలుగు దేశం సభ్యులు ప్రదర్శించసాగారు)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (ఖమ్మం) : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని అలో చేస్తే, మేము కూడా పార్టిసిపేట్ చేస్తాము. నేను మరొక వాయిదా తీర్మానాన్ని ఇచ్చాను. మొన్న శ్రీకాకళం జిల్లాలో..

మిస్టర్ ఛైర్మన్ : నాగేశ్వరరావు గారూ, మొన్న ఇదే అంశంపై సీతారాములు గారు కూడా స్పెషన్ మెన్షన్‌లో రెయిజ్ చేశారు. ఆ రోజు మీరు సభలో లేరు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : శ్రీకాకుళం జిల్లాలో పరిస్థితి అదుపులో లేదు. గ్రామస్థులను, ఆందోళన చేస్తున్న పరిసర ప్రాంతాల ప్రజలను పోలీసులతో దౌర్జన్యం చేయిస్తున్నారు. కనీసం, నిత్యావసరాలైన తినుబండారాలను కొనుగోలు చేయడానికి కూడా ఆ ప్రాంతాల ప్రజలను మార్కెట్‌కు వెళ్లనివ్వడం లేదు. అక్కడ పౌర హక్కులు హరించబడుతున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో సంతబొమ్మాళి, కాకరాపల్లి గ్రామాలలో ఈస్టన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పోరేషన్ ఆ ప్రాంత రైతుల అభిప్రాయానికి వ్యతిరేకంగా, ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రాజెక్టును కట్టాలని ప్రయత్నం చేస్తోంది. దయచేసి, బిజినెస్‌ను వాయిదా వేసి దీనిపై చర్చకు అనుమతించాలనేది మా అభిప్రాయం. మా ఆవేదనను అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

MR.CHAIRMAN: I can't take up.

శ్రీ చేరుపల్లి సీతారాములు ( నల్గొండ ): అధ్యక్షా, ఔట్ సోర్స్‌లో నియమించబడ్డ దాదాపు 22,000 మంది పారా మెడికల్ ఉద్యోగులకు గత ఆరు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. శాశ్వత ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారు తప్ప, ఈ విధంగా ఔట్ సోర్స్‌లో కాని, ఇతరత్రా పద్దతులలో తీసుకున్న పారా మెడికల్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదు. ఇది చాలా అన్యాయం. గత ఆరు నెలలుగా జీతాలు లేక వారు బజారున పడుతున్నారు. వారికి వెంటనే జీతాలు చెల్లించాలని కోరుతున్నాను. రెండవది, ఈ విధంగా తీసుకున్న పారా మెడికల్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలనే అభిప్రాయం చాలా బలంగా ఉంది. పర్మినెంట్ చేయాలని వాళ్లంతా ఉద్యమాలు చేస్తున్నారు. వాళ్లను పర్మినెంట్ చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చాలా ఖాళీలు భర్తీ చేయకపోయేసరికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సరిగా పనిచేయడం లేదు. పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు బలోపేతం కానంతకాలం, దానికి తగినన్ని నిధులు ఇవ్వనంత కాలం గ్రామీణ ప్రజానీకానికి వైద్యం అందుబాటులో లేకుండా పోయే ప్రమాదం ఉంది. పారామెడికల్ ఉద్యోగుల పట్ల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పట్ల ప్రభుత్వం తగిన బాధ్యతను తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : సీతారాములు గారూ, ఆరు నెలలుగా జీతాలు లేకపోతే ఇప్పుడు వాయిదా తీర్మానాన్ని ఇస్తున్నారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, జీతాలు ఇవ్వకుండా వాళ్లను పనిచేయమంటే ఎలా? వారికి చెల్లించవలసిన ఆరు నెలల జీతాలకు గాను ప్రభుత్వం రూ.67కోట్లు విడుదల చేస్తే సరిపోతుంది. రూ.67కోట్లు ప్రభుత్వం దగ్గర లేవా? లక్షల కోట్ల బడ్జెట్ పెట్టినప్పుడు వారికి జీతాల క్రింద ఇవ్వవలసిన రూ.67కోట్లను ఇవ్వవచ్చు కదా. ఇది చాలా తప్పు. ప్రభుత్వానికి పాపం తగులుతుంది. వారికి జీతాల బకాయిలను చెల్లించడం, వాళ్ల ఉద్యోగాలు పర్మినెంట్ చేసే ఏర్పాటు చేయమని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : సీతారాములు గారూ, జనరల్ డిస్కషన్ చేస్తున్నారు.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) : అధ్యక్షా, సభలో ఇద్దరే మంత్రులున్నారు. శాసన మండలి అంటే మంత్రులకు గౌరవం లేదా అని అడుగుతున్నాను. సభలో శ్రీధర్ బాబు గారు, కన్నా లక్ష్మీనారాయణ గారు మాత్రమే ఉన్నారు. మూడవ మంత్రిని చూపించండి. సభలో మంత్రులుండాలని మేము ఎన్నిసార్లు రిక్వెస్ట్ చేయాలో నాకు అర్థం కావడం లేదు.

(ప్రతిపక్ష సభ్యుల అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు ( మంథని) ః అధ్యక్షా, సహచర మంత్రులందరూ కూడా ఇక్కడే లాబీలో ఉన్నారు. వాళ్లు అధికారుల దగ్గర ప్రశ్నల మీద బ్రీఫింగ్‌లో ఉన్నారు. ఈ రోజు ఇక్కడకు రావలసిన గ్రూపు–బి కి సంబంధించిన మంత్రులందరూ ఇక్కడే ఉన్నారు. ఈ సభ అంటే మాకు చాలా గౌరవం ఉంది.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, మంత్రులు సభలో ఉండే దానికి, బయట లాబీలో ఉండే దానికి చాలా తేడా ఉంది.

శ్రీ డి. శ్రీధర్ బాబు ః అధ్యక్షా, ఈ సభ అంటే చాలా గౌరవం ఉన్నట్లే, ఈ సభలో జరుగుతున్న చర్చల విషయంలో కూడా అంతే ముఖ్యమైన రీతిగా ఈ ప్రభుత్వం పరిగణిస్తోంది. దీనిలో పెద్ద ఇష్యూ ఏమీ లేదు.

శ్రీ బి. వెంకటేశ్వర్లు (హైదరాబాద్) ః అధ్యక్షా, సభలో ఉన్న సభ్యుల నిష్పత్తి ప్రకారం ఇక్కడ సభ్యులకు మంత్రి పదవులు ఇస్తే ఈ పంచాయతీ ఉండదు.

(నవ్వులు)

అధికార పార్టీకి సంబంధించిన వారు దాదాపు 36, 37మంది సభ్యులు ఉంటారు కాబట్టి ఆ నిష్పత్తిలో మంత్రి పదవులు ఇక్కడి వారికి కూడా ఇస్తే , కనీసం ఇక్కడ మంత్రులైనా సభలో కూర్చోవడానికి అవకాశం ఉంటుంది.

మిస్టర్ ఛైర్మన్ ః ఏమీ ఇవ్వాలంటున్నారు వెంకటేశ్వర్లు గారూ.

శ్రీ బి. వెంకటేశ్వర్లు ః అధ్యక్షా, మంత్రి పదవులు ఇవ్వాలి. అసలే పరువు లేదంటే.. మోహన్ రెడ్డి గార్రైతే మొత్తుకొని, మొత్తుకొని, ప్రతిరోజు గుర్తు చేసుకుంటూ, సభ పరువును తీస్తున్నారు.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, నాకేమి మంత్రి పదవి అక్కరలేదు.

మిస్టర్ ఛైర్మన్ ః మోహన్ రెడ్డి గారూ, అందరూ కలసి నీ కోసం రికమండ్ చేస్తుంటే వద్దంటావు ఏమిటి?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (గుంటూరు) ః అధ్యక్షా బుగ్గ కారు, బుగ్గ కారు అని మోహన్ రెడ్డి గారు ఎంత మొత్తుకున్నా, మీరైనా రికమండ్ చేయలేకపోయారు.

మిస్టర్ ఛైర్మన్ ః రాజకుమారి గారూ, నేను రికమండ్ చేయలేదనే విషయం మీకు తెలుసా? నేను అప్పుడు వై.యస్. గారికి కూడా చెప్పాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా, కౌన్సిల్ నుండి మంత్రులుంటే, ఈ సభపై అభిమానంతో ఇక్కడకు ఖచ్చితంగా వచ్చి కూర్చుంటారని వెంకటేశ్వర్లు గారి ఉద్దేశ్యం. కన్నా లక్ష్మీనారాయణ గారి లాంటి వాళ్లు

రోజూ వస్తున్నారనుకోండి. సభ జరిగేటప్పుడు కనీసం ఇక్కడ 10 మంత్రులైనా ఉండాలని శాసన సభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు గారికి తెలియజేస్తున్నాను. ఇక్కడ అధికార పార్టీ సభ్యులు కూడా అంతమంది లేరు.

(నవ్వులు)

ఉ. 10.10

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, ఇన్‌కంటాక్స్ వారు ఇచ్చిన అసెస్‌మెంట్ గురించి చర్చించాలి. రాష్ట్ర ప్రయోజనాలగురించి ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (గుంటూరు వెస్ట్) : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. వారు గతంలో మంత్రిగా చేశారు. ఈ అంశాన్ని వేరే రూపంలో తీసుకువస్తే తమరు కన్సిడర్ చేస్తామని అన్నారు. ఈ విధంగా సభా సమయాన్ని వృథా చేయడం భావ్యం కాదు.

శ్రీ దాడి వీరభద్రరావు : చాలా కంపెనీలు తాము ఈ ప్రభుత్వం వల్ల లబ్ధి పొందాము అని ముందుకు వచ్చాయి. మేము ఈ ప్రభుత్వం తాలూకు ఫేవర్‌ను సంపాదించుకున్నామని చెటుతూ intern ratification... ఇన్‌వెస్ట్‌మెంట్స్‌ను సాక్షి పేపర్లో పెట్టడం జరిగింది అని స్పష్టంగా చెప్పారు. ఇంత ట్రాన్స్‌పరెంట్‌గా అధికార దుర్వినియోగం జరిగింది. ఇదంతా బోగస్ ఇన్వెస్ట్‌మెంట్స్ అని తేలింది. కొంత బ్లాక్‌మనీ ఇన్వెస్ట్ చేశారని తెలిసింది. ఇంతకంటే ప్రాధాన్యత గల అంశం మరేముంటుందిసార్? దయచేసి తమరు ఇచ్చిన ఆదేశాలపై పునరాలోచించి ఈ అంశాన్ని చర్చకు అనుమతించవలసిందిగా కోరుతున్నాము. సభను దయచేసి వాయిదా వేయండి. దీనిపై చర్చించి జెపిసిని వేయడానికి ముందుకు రావలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(ఈ దశలో గౌరవ ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ బి. వెంకటేశ్వర్లు, బొమ్మిడి నారాయణరావు, పోట్ల నాగేశ్వరరావు, అరికెల నర్సారెడ్డి, శ్రీ సిద్ధా రాఘవరావు, మల్లుల లక్ష్మీనారాయణ, పట్నం నరేందర్ రెడ్డి, శ్రీమతులు నన్నపనేని రాజకుమారి, మసాల పద్మజ తదితరులు తమ తమ స్థానాలలో లేచి నిలబడి చర్చకు అనుమతించవలసిందిగా ఛైర్‌ను కోరసాగారు.)

మిస్టర్ ఛైర్మన్ : దీనిని జనరల్ డిస్కషన్‌లో చర్చిద్దాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : సార్, స్పెసిఫిక్ అలిగేషన్ ప్రూవ్ చేయడానికి మెటీరియల్ దొరికింది. వాళ్లే ఒప్పుకుంటున్నారు కాబట్టి let us prepare our discussions.

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, గౌరవ సభ్యులు దీనిని వేరే రూపంలో తీసుకువస్తే మరింత దీర్ఘంగా చర్చించుకునే అవకాశముంటుంది. తమరు కన్సిడర్ చేస్తామని కూడా చెప్పారు కాబట్టి ప్రస్తుతం క్వశ్చన్ అవర్‌ను తీసుకొంటే బాగుంటుంది. ఇది పెద్దల సభ.

శ్రీ దాడి వీరభద్రరావు : ఇది పెద్దల సభ కాబట్టే, ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రొవైడ్ చేసే సొమ్ము సద్వినియోగం అవుతోందా లేదా అనేది చూడవలసిన బాధ్యత లెజిస్లేచర్ మీద ఉన్నది సార్. ఇందులో అవినీతి జరిగింది అని స్పెసిఫిక్‌గా ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్ వాళ్లు ఇచ్చిన అసెస్‌మెంట్ ఆర్డర్‌లో వచ్చింది కాబట్టి దీనిపై చర్చించవలసిన అవసరమున్నదని భావిస్తున్నాము. ఈ కాపీని తమకు పంపిస్తున్నాను.

(సదరు ప్రతిని గౌరవ అధ్యక్షులవారికి పంపించడం జరిగింది.)

('జెవిలిసి వేయాలి' అని గౌరవ ప్రతిపక్ష సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలబడి నినాదాలు ఇవ్వసాగారు)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : మేము విజ్ఞప్తి చేస్తున్నాము సార్, ఇప్పటికైనా జెవిలిసిని వేయాలి సార్. ప్రభుత్వానికి ఆదాయం లేదంటున్నారు. ఆదాయానికి అనేక అవకాశాలున్నాయి. వాటిగురించి మేము చెబుతాము.

మిస్టర్ ఛైర్మన్ : అందుకే, రూల్ 70, రూల్ 311కింద స్కోప్ ఉంది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : దీనిని కూడా మేము రూలు ప్రకారం అడుగుతున్నాము.

MR.CHAIRMAN: I never deviate the rule. With the consent of the House, I must have deviated once or twice.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అవకాశమివ్వండిసార్.

(అంతరాయం)

శ్రీమతి పుల్లా పద్మావతి : అధ్యక్షా, ముందు క్వశ్చన్ అవర్ జరగనివ్వండి.

(అంతరాయం)

శ్రీ వట్టి వసంత కుమార్ ( ఉంగుటూరు ) ః పేపర్లో అనేక రకాల వార్తలు వస్తుంటాయి. గౌరవ ప్రతిపక్ష సభ్యులు ఎవిడెన్స్ తీసుకువచ్చామని అంటున్నారు. అది ఇంకా నిర్ధారణ కాలేదు కదా. Let that procedure comes, we may consider to take up. I don't think that we have appropriate time or issue to take up in the House.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః సార్, మంత్రిగారు నిర్ధారణ కాలేదని అంటున్నారు. పత్రికలలో 'దొంగ సొత్తు పెట్టుబడులన్నీ బూటకం, కోల్‌కతా కంపెనీ నాటకం, సాక్షిలోకి నిధుల ప్రవాహం, ఐ టి నిర్ధారణ' అని వచ్చింది. దీనికి ఆధారాలున్నాయి. ఇంత పెద్ద ఇన్సిడెంట్. రాష్ట్రంలో చాలాకాలం నుండి చర్చ జరుగుతున్నది. దీనిపైన సమగ్రమైన చర్చ జరపడం అవసరం సార్. లక్షల కోట్ల రూపాయలపై ఈ విధంగా చేస్తే ఎలా?

శ్రీ వట్టి వసంతకుమార్ ః పేపర్లో వార్తలు పట్టుకొని గౌరవ సభ్యులు ఈవిధంగా మాట్లాడడం సమంజసం కాదు. అనేక అసత్య వార్తలు పేపర్లలో ప్రచురితమవుతున్న విషయం మనకందరికీ తెలుసు. చాలా సందర్భాలలో ప్రతిపక్ష నాయకులపై కూడా అనేక వార్తలు వస్తున్నవిషయం తెలిసినదే. అవి పట్టుకొని మనం అసందర్భంగా ఈ విధంగా సమయాన్ని వృథా చేసుకోవడం సబబుగా ఉండదని నేను మనవి చేస్తున్నాను.

(గౌరవ ప్రతిపక్ష సభ్యులవైపు నుండి అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్, పేపర్లో వచ్చినదానిపైన మేము చర్చకు అడగడం లేదు. ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్ వారు అసెస్‌మెంట్ ఆర్డర్ ఇష్యూ చేశారు. దాని కాపీని తమకు పంపించాను. ఇది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయం కాదు. మన రాష్ట్ర ప్రభుత్వానికి చెందినదే. ఇందులో అరబిందో, మాట్రిక్స్ హెటిరో డ్రగ్స్, పెన్నా సిమెంట్స్ వంటి కంపెనీలకు భారీ నజరానాగా ల్యాండ్, ఇండస్ట్రీస్ ఇచ్చారని స్పష్టం చేయడం జరిగింది. కాబట్టి దీనిని అలౌ చేయాలి సార్.

(అంతరాయం)

ఉ. 10.20

MR. CHAIRMAN: I am not allowing...

(At this stage, the Members of the Telugu Desham Party representing in the House rose from their seats with some news-paper clippings appeared in daily news paper – Andhra Jyothi in their hands and demanding for a discussion on the issues that are reflected in it)

శ్రీ దాడి వీరభద్ర రావు ః సార్, మీరు అలౌ చేయాలి....

శ్రీ కె. పార్థసారధి ( పెనమలూరు ) ః సార్ మీరు అలౌ చేయని దాని గురించి దీనిలో ప్రశ్నలు ఉన్నాయి, వాటన్నింటికి సమాధానాలు చెప్పాలి, అందులో ఎగ్జామినేషన్స్ గురించి కూడా ఉన్నాయి. ఇంపార్టెంట్ పబ్లిక్ ఇష్యూలు కూడా ఉన్నాయి.

శ్రీ దాడి వీరభద్ర రావు ః ఇంపార్టెంట్ ఇష్యూలను మంత్రిగారు బయట ఉండి సాల్వ్ చేయవచ్చు...

శ్రీ కె. పార్థసారధి ః ఎగ్జామ్స్ గురించి విద్యార్థులందరూ ఆందోళనలో ఉన్నారు, దీని మీద కూడా మీరు ప్రశ్న వేశారు... ఇవన్నీ కూడా ఉన్నాయి, గౌరవ ఛైర్మన్ గారు, మీరు వీటిని అలౌ చేసినట్లయితే, మేము ఏదన్నా అనేవాళ్ళం, ఆయన డిస్కషన్‌కు అలౌ చేయలేదు... అలౌ చేయనప్పుడు పెద్దల సభలో సమయాన్ని వృథా చేస్తే, అంత భావ్యం కాదు.

శ్రీ వట్టి వసంత కుమార్ ః సార్, గౌరవ ప్రతిపక్ష సభ్యులు గారికి విషయాలు అన్నీ తెలిసి కూడా, సభను పెడత్రోవ పట్టిస్తున్నారు... ఎప్పుడైనా సరే ఒక షోకాజ్ నోటీస్ గానీ, ఎస్సెస్‌మెంట్ Assessment from any company has the prerogative and the right to defend themselves. మనం Ultimately Final judgment of the Supreme Court and the Constitutional Bench అన్నట్లుగా మాట్లాడుకోవడం సబబు కాదు సార్, because none of their representatives are present here. మనం ఏవో ప్రైవేటు కంపెనీల గురించి, పత్రికలలో వచ్చిన అవాస్తవాలను పట్టుకుని, లేక ఇన్‌కంటాక్స్ వాళ్లు ఇచ్చిన షోకాజ్ నోటీసులను తీసుకుని ఇక్కడ చర్చించడం అంటే, ఇది అవాంఛనీయం, ఈ సభ పరిధిలోనిది కాదని మా ఉద్దేశ్యం సార్.

శ్రీ దాడి వీరభద్ర రావు ః సార్, తాజ్ హోటల్ మీద బాంబులేసినటువంటి కసబ్‌కు కూడా అప్పీల్ చేసుకునే పవర్ ఉంది, దాని గురించి కూడా మాట్లాడకూడదంటే ఎలా సార్. అలాగే పార్లమెంటును బ్రద్దలు కొట్టేయడానికి ప్రయత్నాలు చేసినప్పుడు కూడా మాట్లాడకూడదు అంటే ఎలా సార్, అఫ్జల్‌ను కూడా ...

(అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు ః సార్, గౌరవ ప్రతిపక్ష నాయకులు, సీనియర్ సభ్యులు, ఆ సభలో ఉన్నారు, ఈ సభలో ఉన్నారు, వారు అలాంటి మాటలు మాట్లాడుతున్నప్పుడు, అందుకు సంబంధించిన మంత్రులు కానీ, యాజమాన్యం కానీ డిఫైన్ చేసుకోవడానికి లేరు. ప్రత్యేకించి, ఏదో ప్రభుత్వ పరంగా మేము చెప్పవలసిన సమాధానం ఉంటే, తప్పకుండా ముందు నిలబడి చెపుతాము. ఇంతకు ముందు వట్టి వసంత కుమార్ గారు చెప్పినట్లు ఈ ఇన్‌స్టిట్యూషన్స్ అన్నీ కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నాయి. రెండవది, ఈ రోజు గౌరవ సభ్యులకు చెప్పేదేమంటే జాయింట్ లెజిస్లేటివ్ కమిటీ... మీరు ఎప్పుడైతే చర్చకు అనుమతించి, చర్చ జరుగుతున్న

సందర్భాలలో,  అవసరం ఉందో, లేదో, ఆలోచన చేసి, ఆ విధంగా ఫైనల్ డెసిషన్‌కు వస్తే తప్పు, అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి, ఇమీడియట్‌గా టేకప్ చేయమంటే ఇది సబబు కాదు అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్ :  చర్చ జరిగిన తరువాత సభా కమిటీ, సంయుక్త కమిటీ ఏదైనా అవసరం ఉంటే, you please come with a relevant Motion and then I will examine and take necessary action. దాని తరువాత, జాయింట్ కమిటీనో, హౌస్ కమిటీనో మనం డిసైడ్ చేద్దాము.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్ర రావు :  సార్, ఇప్పుడు సీరియస్ ఇష్యూను సభ ముందు ఉంచినప్పుడు ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌ను సభ ముందు చర్చించాలని మేము డిమాండ్ చేస్తున్నాము.  ప్రభుత్వం ముందుకు వస్తే, మంచిది.  ఇంత ఎక్కువ స్థాయిలో మేము ఆరోపణలు చేసినప్పుడు, తరువాత గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు  డిక్లేర్ చేసినప్పుడు దానిని చర్చించాలని వారికి ఉండాలి.  ఆ తరువాత వారు పార్టీకి అవకాశం ఇవ్వాలి అంటున్నారు, ఎక్స్‌ప్లనేషన్ పార్టీకి కాదు, ప్రభుత్వం నుంచి కావాలి.  గవర్నమెంటే అసలు దుర్వినియోగానికి పాల్పడింది అని చెపుతున్నాము.  ప్రభుత్వం ఫేవర్ చేసి, internal investments ఒక కంపెనీకి తీసుకున్నారు...

(అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు :  సార్, మీరు చర్చకు అనుమతిస్తున్నారు...

MR. CHAIRMAN:  I am adjourning the House for 15 minutes.

(The House then adjourned at 10.24 a.m.  to meet again after fifteen minutes.)

ఉ.11.00

( సభ టీ విరామానంతరం తిరిగి ఉదయం **11.06** గంటలకు సమావేశమైనది )

( గౌరవ చైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

*( సభ తిరిగి సమావేశమవగానే తెలుగుదేశం సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలుచుని ' జగన్ ఆస్థులపై జె.ఎల్.సి. వేయాలి ' అని నినాదాలు చేస్తూ ' ప్లకార్డు ' లను అధ్యక్ష స్థానం వైపు ప్రద ర్శించారు )*

మిస్టర్ చైర్మన్ ః ఆల్ ది క్వశ్చన్స్ ఆర్ పోస్ట్‌పోన్డ్

శ్రీ కె.ఆర్. ఆమోస్ (సికింద్రాబాద్) ః అధ్యక్షా, సభలో లేని వ్యక్తుల గురించి మాట్లాడి ఆయన ఆస్థులపై జాయింట్ లెజిస్లేచర్ కమిటీ వేయాలని అడగడం కరెక్ట్ కాదు. సబ్జక్ట్ ఏదైనా వుంటే దానిని తమరు అలౌ చేస్తే మనం డిస్కస్ చేసుకోవచ్చు. అప్పుడు దానిపై మనమందరం మాట్లాడవచ్చు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ పట్టి వసంతకుమార్ ః చైర్మన్ సర్, గౌరవ సభ్యులలో చాలా మంది సీనియర్లు కూడా వున్నారు. జాయింట్ లెజిస్లేచర్ కమిటీ అనేది ఏ సందర్భాలలో వేస్తారనేది తమకు బాగా అనుభవం వుంది. పెద్దలు, లీడర్ ఆఫ్ ది అపోజిషన్ వున్నారు, పువ్వాడ నాగేశ్వర రావు గారున్నారు, వారికందరికీ తెలుసు. ఒక సబ్జక్ట్ మీద ఇన్ డీటెయిల్ డిస్కషన్ జరిగినపుడు ప్రైమాఫేసీ అందులో ఎవిడెన్స్ వుందని సభ నమ్మినపుడు జాయింట్ లెజిస్లేచర్ కమిటీని వేయవచ్చు. లేనపుడు జాయింట్ లెజిస్లేచర్ కమిటీ వేయాలనే ప్రతిపాదన కూడా రాదు. స్యుమోటోగా పేపర్స్‌లో వచ్చిన వార్తలను దృష్టిలో వుంచుకుని జాయింట్ లెజిస్లేచర్ కమిటీ వేయాలంటే, ఈ సభకు ఏ మేరకు గౌరవప్రదంగా వుంటుందో చెప్పండి.

*(" జగన్ ఆస్థులపై జాయింట్ లెజిస్లేచర్ కమిటీ వేయాలి " అని తెలుగుదేశం సభ్యులు తమ స్థానాలలో లేచి నిలుచుని నినాదాలు చేయసాగారు )*

శ్రీ బొత్స సత్యనారాయణ( చీపురుపల్లి) : సర్, ముందు హౌజ్‌ను ఆర్డర్‌లో పెట్టండి. లేకపోతే అసలు నేను మాట్లాడేది వారికి వినపడాలి కదా.

**( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )**

మిస్టర్ చైర్మన్ : గవర్నమెంట్ తరఫున మంత్రి గారు మాట్లాడతారట. ఒక్క నిమిషం మీరు కూర్చోండి.

శ్రీ బొత్స సత్యనారాయణ : సర్, అటువైపున్న గౌరవ సభ్యులు మాట్లాడుతున్నదేమిటంటే, ఒక వ్యక్తి మీద వచ్చిన ఆరోపణల మీద జాయింట్ లెజిస్లేచర్ కమిటీని వేయాలని కోరుతున్నారు. అయితే ఆ వ్యక్తి .....

**( తెలుగుదేశం సభ్యుల నుంచి తిరిగి అంతరాయం )**

ఐ.టి. వారు చెప్పినా, ఇంకొకరు చెప్పినా, దానికి కొన్ని ఏజన్సీలు వున్నాయి.

**( తిరిగి అంతరాయం )**

ఉ.11.10

( ప్రధాన ప్రతిపక్ష సభ్యులు జాయింట్ లెజిస్లేచర్ కమిటీని వేయాలని నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారి మీద కూడా చాలా ఆరోపణలు వచ్చాయి. లేదా ఇంకొక వ్యక్తి మీద ఆరోపణలు వచ్చాయి. వీటిపై చర్చించడానికి సభకు ఉన్న పరిధి ఏమిటి అనేది ఆలోచించాలి. రాజ్యాంగ పరంగా కాని, చట్ట పరంగా కాని ప్రభుత్వం ఎంత వరకు ఇన్‌వాల్వ్ అవచ్చనే దాని మీద ఆలోచించాలి తప్ప మనం పట్టుకున్న కుందేలుకు మూడే కాళ్లు అనే రీతిగా మాట్లాడడం అనేది భావ్యం కాదు. ఇది సందర్భం కాదు. మనకు పరిధి ఉన్నంతమేరకు మనం మాట్లాడుకోవాలి తప్ప ప్రతి దానిని తీసుకువచ్చి రాజకీయంగా, రాజకీయ లబ్ధి కోసం చేయడమనేది ఇది సందర్భం కాదు. ఇది పెద్దల సభ. ఈ సభను రాజకీయం కోసం వాడుకోవడమనేది అసందర్భం. దయచేసి ఛైర్మన్ గారిని ఆలోచన చేయమని కోరుతున్నాను.

(చంద్రబాబు నాయుడు గారి మీద వచ్చిన ఆరోపణల మీద కూడా కమిటీ వేయాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు. జాయింట్ లెజిస్లేచర్ కమిటీని వేయాలని నినాదాలు కొనసాగిస్తూనే ఉన్నారు. )

(అంతరాయం)

శ్రీ బొమ్మిడి నారాయణ రావు ( పశ్చిమగోదావరి) : అధ్యక్షా, ఇది రాజకీయ లబ్ది కోసం కాదు. ఆనాడు శాసన సభ్యుడుగా ఉండి, ఈనాడు మంత్రిగా ప్రముఖ స్థానంలో ఉన్న వ్యక్తి ఆయన మీద కోర్టులో కేసు వేశారు. దానిని ఏమంటారు?

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, అది ప్రయివేటు ఫిర్యాదు కాబట్టి కోర్టు తేల్చుకుంటుంది. ప్రయివేటు వ్యక్తులు వేశారు. చంద్రబాబు నాయుడు గారి మీద కూడా వాళ్ల చిన్న అత్తగారు కేసు వేశారు. అవ్వన్నీ ప్రయివేటు కంప్లయింట్లు. వాళ్లే తేల్చుకున్నారు తప్ప ఈ విషయంలో శాసన సభ ఎప్పుడూ జోక్యం చేసుకోలేదు. శాసన సభ్యులతో జాయింట్ కమిటీని వేయమని మేము ఎప్పుడూ అడగలేదు. చంద్రబాబు నాయుడు గారి మీద వాళ్ల చిన్నత్తగారు కేసు వేయడం, ఆయన కోర్టుకు వెళ్లడం, ఆ ఆరోపణలపై స్టే తెచ్చుకున్నారు తప్ప సభ ఎప్పుడూ జోక్యం చేసుకోలేదు. దయచేసి అందరూ ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. సభ ఉంది కదా అన్నీ మాట్లాడితే ఎలా?

(అంతరాయం)

ఎప్పుడూ చట్టాల గురించి, రాజ్యాంగం గురించి, సభ గురించి, నైతిక విలువల గురించి మాట్లాడుకునే పెద్దలున్న సభ ఇది. పెద్దలు పువ్వాడ నాగేశ్వరరావు గారు కూడా, ఎంత వరకు మన పరిధి ఉన్నదనే దాని మీద ఆలోచన చేయాలి. పరిధి లోపు చర్చించడానికి ఎటువంటి అవకాశాలున్నాయనే దాని మీద ఆలోచన చేసిన తరువాత ప్రభుత్వానికి సూచన ఇవ్వండి. ఆ సూచనలు సభ పరిధిలో ఉంటే, దానిని తప్పకుండా ప్రభుత్వం అంగీకరిస్తుంది. లేని దానిని బయట వ్యక్తుల మీద పత్రికలలో వచ్చాయని మాట్లాడడం భావ్యం కాదు. దయచేసి సభా సమయాన్ని వృధా చేయవద్దని మనవి చేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మీరు అనుమతిస్తే, మంత్రిగారికి సమాధానం చెబుతాను.

MR.CHAIRMAN: I am trying to keep the House in order.

SRI P. NAGESWARA RAO : Sir, the House is not in order. They are on the legs.

MR.CHAIRMAN: Nobody can participate. The House is not in order.

SRI P. NAGESWARA RAO : Yes, Sir, That is why we requested you. నేను అడిగితే తప్ప వాళ్లు కూర్చోలేదు. కూర్చున్న తరువాత మాత్రమే సభ ఆర్డర్ ఉన్నట్లు. They are on the legs.

శ్రీ వట్టి వసంత కుమార్ : అధ్యక్షా, కూర్చోమని తమరు రిక్వెస్ట్ చేసిన తరువాత మేము కూర్చున్నాము. ప్రతిపక్ష సభ్యులే కూర్చోవడం లేదు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మీరు చర్చకు అనుమతిస్తే, మేము పార్టిసిపేట్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. డిస్కషన్‌కు అలో చేయండి. మా అభిప్రాయాలు కూడా తెలియజేస్తాము.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఒక పత్రికలో వచ్చిన అంశాన్ని సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. నిన్న కూడా ఒక పత్రికలో వచ్చిన అంశం గురించి ప్రశ్నోత్తరాల సమయంలో అడిగితే సమాధానం చెప్పడం జరిగింది. ప్రజలకు సంబంధించిన సమస్యలపై చర్చించడానికి సభ ఉందని పెద్దలందరికి తెలుసు. ఇంతకుముందే, సహచర మంత్రివర్యులు సర్వశ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు, వట్టి వసంతకుమార్ గారు, బొత్సా సత్యనారాయణ గారు కూడా చెప్పారు. ప్రజా సమస్యలను సభలో చర్చిండానికి, దానిపై ఆలోచన చేయడానికి ఈ ప్రభుత్వం ఎల్లప్పుడు ముందే ఉంటుంది. కాని, ప్రయివేటు వ్యక్తికి సంబంధించిన అంశాలపై చర్చించడానికి సభ పరిధిలోకి వస్తుందా? లేదా? అనే దానిని గురించి ఆలోచించాలి. రాష్ట్రంలో ఉన్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే కార్యక్రమంలో భాగంగా పెద్దల సలహాలు, సూచనలు తీసుకోవడానికి ప్రభుత్వం ఎప్పుడూ సుముఖంగా ఉంటుంది. సభా సమయాన్ని ఉపయోగించుకొని క్వశ్చన్ అవర్‌ను కాని, తదుపరి అంశాలను తీసుకొని ముందుకు వెళ్లితే బాగుంటుందని మరొకసారి గౌరవ సభ్యులకు అపీల్ చేస్తున్నాను. ఛైర్ ఏ విధంగా నిర్ణయం చేస్తే, ఆ విధంగా ముందుకు వెళ్లడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ బి. నారాయణరావు : అధ్యక్షా, రాజకీయం చేస్తున్నారని అంటున్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా,

MR. CHAIRMAN : We are only talking on the procedure. But, not on the merits or demerits.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఒక వ్యక్తి మీద మేము ఏమీ ఆరోపణలు చేయడం లేదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక వ్యక్తి మీద ఉన్న ద్వేషంతో కాని, లేదా ప్రత్యేకమైన దురభిప్రాయంతో కాని మేమేమి ఆరోపణలు చేయడం లేదు. పేపరులో వచ్చిన విషయాలపై ఆరోపణలు చేయడం లేదు. ఆదాయపు పన్ను శాఖ ఒక అసెస్‌మెంట్ ఆర్డర్‌ను పాస్ చేసి ఇచ్చిన దాని ప్రకారం.. సాక్షి కంపెనీకి రూ.292కోట్లు ప్రీమియం క్రింద కంట్రిబ్యూట్ చేసినటువంటి కంపెనీలను, ఆదాయపు పన్ను శాఖ ఇంటరాగేట్ చేసింది. ఇన్వెస్ట్‌గేషన్ సందర్భంగా ఆ కంపెనీ వాళ్లు మాకు ఫలానా భూములను ప్రభుత్వం ఇచ్చిందనీ, ఫలానా పరిశ్రమలు నెలకొల్పడానికి మాకు ఫేవర్ చేసింది కాబట్టి ప్రతిఫలంగా ఈ ప్రీమియంను సాక్షి కంపెనీకి చెల్లించామని కమిట్ అయ్యారు. వీటన్నింటిని ఎవిడెన్స్ క్రింద తీసుకొని ఆదాయపు పన్ను శాఖ ప్రొడ్యూస్ చేయడం జరిగింది. తరువాత నల్లధనం కూడా దాదాపు 15కోట్లు ఉందని చెప్పడం జరిగింది కాబట్టి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి ఒక కంపెనీని బలోపేతం చేయడానికి ప్రయత్నం చేశారనే విషయం నిర్ధారణ అయింది. కేంద్ర ప్రభుత్వ

శాఖ నిర్ధారణ చేయడం జరిగింది కాబట్టి రాష్ట్ర ప్రయోజనాలు దీనిలో ఇమిడి ఉన్నాయి. అంతేకాని జగన్ గారి గురించి కాని, సాక్షి పేపరు గురించి కాని మాట్లాడడం లేదు. అధికార దుర్వినియోగం చేశారా? లేదా? అధికార దుర్వినియోగం చేసి ఆయన ఆస్తులను కూడబెట్టుకున్నారా? లేదా? అనే దాని గురించి మాట్లాడడం జరుగుతోంది. రెండవది, మంత్రి గారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారి మీద కూడా ఆరోపణలు వచ్చాయని అన్నారు. చంద్రబాబునాయుడు గారి మీద దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారే హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేసిన తరువాత గ్రౌండ్ లేదనే ఉద్దేశ్యంతో విత్‌డ్రా చేసుకున్నారు.

(తెలుగు దేశం సభ్యుల నుండి హర్షధ్వానాలు)

కాబట్టి అది సబ్జక్ట్ కాదు. ఈరోజు సబ్జక్ట్ ఏమిటంటే అధికార దుర్వినియోగం జరిగిందని వచ్చిన దానిపై చర్చించాలి.

MR. CHAIRMAN : Veerabadhra Rao garu, you move your ..

శ్రీ వట్టి వసంత కుమార్ : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకునికి కొన్ని పాయింట్లను తెలియజేస్తున్నాను. ఏ కంపెనీ వాళ్లు, ఎక్కడా మాకు ఈ ప్రభుత్వం ఫలానా చోట భూమి ఇచ్చింది కాబట్టి లేక ఫలానా ఫేవర్ చేసింది కాబట్టి సాక్షిలో వాటాలను కొన్నామని, పెట్టుబడులు పెట్టామని ఎక్కడా కమిట్ కాలేదు. లేని దానిని ప్రతిపక్ష నాయకులు అట్రిబ్యూట్ చేస్తున్నారు. రెండవది, ఆదాయపు పన్ను శాఖ ఇచ్చిన నోటీసును కాని, ఆర్డర్‌ను కాని తీసుకొని మాట్లాడుతున్నారు. దీని మీద ఈ ప్రభుత్వాన్ని సమాధానం చెప్పమని కోరుతున్నారు. ఆదాయం పన్ను శాఖ అనేది కేంద్ర ప్రభుత్వ పరిధిలోనిదని సభ్యులందరికీ తెలుసు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేని ఆదాయపు పన్ను శాఖ ఇచ్చిన సమాచారం గురించి సమాధానం చెప్పే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందా? ఎప్పుడో రాజశేఖర్ రెడ్డి గారు చంద్రబాబు నాయుడు గారి మీద వేసిన రిట్ పిటీషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారని ప్రతిపక్ష నాయకులు చెబుతున్నారు.

(అంతరాయం)

ఏ సందర్భంలో, ఎవరి సలహాపైన , ఎందుకు విత్‌డ్రా చేసుకున్నారనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. సుప్రీం కోర్టులో వేసిన దానికి, మరల హైకోర్టులో వేస్తే అది అడ్డం వస్తుందని, ఇంటర్ లాకరీ అవుతుందని ఎవరో ఇచ్చిన తప్పుడు న్యాయ సలహాను నమ్మి ఆయన విత్‌డ్రా చేసుకున్న మాట వాస్తవం. తరువాత ఎన్ని, ఎన్ని కేసులలో చంద్రబాబు నాయుడు గారు స్టే ఆర్డర్ తెచ్చుకున్నారు? స్టే ఆర్డర్ ఉన్న దానిపై చర్చించుకోవడానికి అవకాశం లేదని మనం అనుకోవడానికి వీలు లేదు. ఇవన్నీ కూడా దశాబ్దాల తరబడి వస్తున్న ఆరోపణలు కాబట్టి మొట్టమొదటగా చేపట్టే చర్చలో చంద్రబాబునాయుడి గారి మీద వచ్చిన అంశాలను మొదటి పాయింట్‌గా పెట్టి తరువాత జగన్ గారి మీద వచ్చిన ఆరోపణలపై చర్చిద్దామా? ఒకళ్ల మీద ఒకళ్లు రాజకీయపరమైన బురద చల్లు కోవడానికి తప్ప ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పరిధిలో లేని విషయాల గురించి

ఇక్కడ చర్చ జరుపుతూ, ఆ పరిధిలో లేని అంశాలకు ఈ ప్రభుత్వం సమాధానం చెప్పాలని మాట్లాడడం సబబుగా లేదని గౌరవ ప్రతిపక్ష నాయకులకు, మిగతా గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఆదాయపు పన్ను శాఖ ఇచ్చిన అసెస్‌మెంట్ ఆర్డర్ మీద చర్చించాలని కోరుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న అంశం గురించి మాత్రమే మేము చర్చించబోతున్నాము. రాష్ట్ర ప్రభుత్వం తాలూకు భూమిని వాళ్లకు ఇచ్చారు. అందువల్ల సాక్షిలో షేర్లు తీసుకోవడం జరిగిందనే విషయాన్ని డిస్కషన్‌లో మేము నిరూపిస్తాం.

(అంతరాయం)

శ్రీ వట్టి వసంత కుమార్ : అధ్యక్షా, ప్రొసీజర్ గురించి మాట్లాడుతున్నాం తప్ప లేని విషయం గురించి మాట్లాడడం అంత భావ్యం కాదు.

MR.CHAIRMAN: I have not allowed any adjournment motions. I have not allowed any discussion on this matter. The House is not in order. I am appealing the House, it should be in order. If the Members come with a Motion, then I will examine the matter as per the Rules.

(Interruptions)

SRI BOMMIDI NARAYANA RAO: We want J.L.C...... We want J.L.C....... We want J.L.C......

MR.CHAIRMAN: I am repeatedly telling the House. My final appeal to all the Members of the Opposition kindly allow me to conduct the business as per the Agenda. The House is not in order.

Now, the House is adjourned to meet again tomorrow at 10.00 a. m.

(Then the House adjourned at 11.20 a.m. to meet again at 10.00 a.m i.e. on Tuesday, the 1st March, 2011)